## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXII/50/2021**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 26.06.2021 (శనివారం) నుండి 30.06.2021 (బుధవారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 29-40 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-28 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 28-38 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:** రాబోవు ఐదు రోజులలో కొన్ని చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- నైరుతి ఋతుపవనాలు రాష్ట్రంలోకి జూన్ 5 వ తేదీన ప్రవేశించి జూన్ 10వ తేదీన రాష్ట్రం అంతట విస్తరించాయి.
- రాబోవు ఐదు రోజులలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు పడే సూచనలున్నందున, నేలలో సరైన మోతాదులో తేమ ఉన్నచో వర్షాధారంగా సాగుచేసే పంటలైన సోయాచిక్కుడు, జొన్న, కంది, పెసర, ప్రత్తి మొదలగు పంటలను విత్తుకోవాలి.
- నీరు సంవృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు దీర్ఘకాలిక లేదా మధ్యకాలిక వరి రకాల నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.
- వరి సాగు చేసే పొలాల్లో, తొలకరి వర్షాలను ఉపయోగించుకొని జనుము మరియు జీలుగను పచ్చి రొట్ట పైరుగా, ఆలస్యంగా నీరు విడుదలయ్యే ప్రాంతాలలో పెసరను పైరుగా లేనిచో పచ్చి రొట్టగా విత్తుకోవాలి.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) వరి విత్తనాన్ని జూన్ నెలలో నారుమడి పోసుకోకూడదు.
- తేలిక పాటి నేలల్లో ప్రత్తి మరియు సోయాచిక్కుడును వర్షాధార పంటలుగా సాగు చేయరాదు.
- పెసర, సోయాచిక్కుడు పంటలలో కిలో విత్తనానికి 2.5 గ్రా. కార్బండజిమ్ మరియు 30గ్రా. కార్బోసల్ఫాన్ మందును కలిపి విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.
- కంది మరియు ప్రత్తి (1:4 లేదా 1:6), కంది మరియు జొన్న (1:4), కంది మరియు సోయాచిక్కుడు (1:7) పంటలను అంతరపంటలుగా సాగుచేసుకోవాలి.

## కూరగాయలు:

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దెపురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

-------------------------------------------------------------------------------------

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్

ఫోన్. నెం 040-24016901

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXII/50/2021

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

## FROM DATE: 26.06.2021 (Saturday) TO 30.06.2021 (Wednesday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During the last three days Heavy rains occurred at isolated places and light to moderate rains occurred at few places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 29-40$^0$C and 19-28$^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains very likely to occur at few places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 28-38$^0$C and 20-26$^0$C respectively.

## Warning:

Thunderstorm accompanied with Lightening very likely to occur at few places over Telangana.

## Weather based Agromet Advisories

- Southwest monsoon has entered some parts over Telangana state on 05$^{th}$ June and covered the state on 10$^{th}$ June.
- As per the forecast light to moderate rains may occur at isolated places for next five days, farmers are advised to take-up sowing of Redgram, Cotton, Jowar, Soybean, Greengram etc., as rainfed crops only if there is sufficient moisture in the soil.
- Farmers are advised to raise rice nurseries of long duration or medium duration varieties wherever sufficient water is available.
- By taking advantage of the present rains, take-up sowing of Sunhemp and Dhaincha as in-situ green manure crop preceding rice. Sow Greengram as catch crop preceding rice depending on the availability of release of water.
- Don’t sow the paddy nurseries using Telangana Sona (RNR 15048) in the month of June.
- Do not sow Cotton and Soybean in light soils under rainfed conditions.
- Sow the Greengram, Soybean after seed treatment with Carbendazim @ 2.5 g and Carbosulfan @ 30 g per kg of seed.
- Take-up sowing of Redgram + Cotton (1:4 or 1:6) ratio and Redgram + Jowar (1:4) ratio and Redgram + Soybean (1:7) ratio as intercrop.

## Vegetables:

- If the incidence of sucking pests is noticed in vegetables. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- If the incidence of Spodoptera is noticed in vegetable crops, spray Novaluron @ 1.25 ml per liter of water.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**